




www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం 5, సెప్టెంబర్ 2024 పేజీలు : 4


# ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటాం..



- నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం..
- ఎవరూ అధైర్య పడొద్దు..
- ఖమ్మం రూరల్, నేలకొండపల్లి పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో..

ముంపు బాధితులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం అందిస్తామని, ఎవరూ అధైర్య పడొద్దని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల, రామన్నపేట దానవాయి గూడెం గ్రామాల్లో, నేలకొండపల్లి మండలంలోని చెరువుమదారం, కట్టుకాచారం రామచంద్రాపురం, సుర్దేపల్లి గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. రహదారుల మరమ్మత్తులు, తక్షణ సహాయం, బాధితుల వివరాల సేకరణ పై అధికారులకు తగు సూచనలు చేశారు. అధికారులు సర్వే ప్రక్రియ వెంటనే చేపట్టి, పూర్తి చేయాలన్నారు.

● ఖమ్మం/ తల్లాడ ( అక్షరంన్యూస్) ఖమ్మం రూరల్ / నేలకొండపల్లి

## యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరం న్యూస్):** మున్నేరు వరద ముంపు ప్రాంతాలల సహాయక చర్యలు యుద్దప్రతిపాదన సంకల్ప దీక్ష గా చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఖమ్మం, పాలేరు నియోజకవర్గంలోని మున్నేరు వరద పరివాహక ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటినగర్, పద్మావతినగర్, కరుణగిరి, సాయిప్రభాత్ నగర్, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీలలో

మిగతా2 లో..



2లో..

## విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్ కీలకం

ఇంటర్మీడియట్‌లో ఏకాగ్రతతో చదివి ఐఐటి నీట్‌లో సీట్లు సాధించాలి: ఐటీడీఏ, భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

## పశువుల కాపరులను రక్షించడానికి రెస్క్యూ టీం రెడీ

కొద్దిసేపట్లోనే పశువుల కాపరులందర్నీ అందరినీ రక్షిస్తాం-ఎమ్మెల్యే కూనంనేని

2లో





# ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటాం..



**(మొదటి పేజీ తరువాయి)**

సర్టిఫికెట్లు, పుస్తకాలు నష్టపోయిన వారికి తగు న్యాయం చేస్తామన్నారు. తడిసిన బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తామన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం అ ం ్ బ న్ త వా నీ ల్దా ర్ సిహెచ్. స్వామి, మునిసిపల్ డిఇ ధరణి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి...







**(మొదటి పేజీ తరువాయి)**

జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. అధికారులకు పలు సూచనలు చేస్తూ కాలినడకన ఇంటింటికి తిరుగుతూ వెళ్లి వరద నష్టాన్ని పరిశీలించారు. కలెక్టర్ మున్నేరు బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ ఓదార్చారు. వర్షం వరద విపత్తుల వల్ల అస్తి నష్టం జరిగిందని, మనం సురక్షితంగా ఉన్నాం కదా అని ధైర్యం చెప్పారు. అస్తి నష్టం అంచనా అధికారులు గురించి వివరాలు సేకరిస్తున్నాని తెలిపారు. ఒకే ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉన్న వేర్వేరుగా కుటుంబాల ఆధారంగానే నష్టపరిహారం వస్తుందని ఏలాంటి ఆపోహాలు నమ్మవద్దు అని చెప్పారు. ఇళ్లలో బురద తొలగించేందుకు ఇంటినల్ల ద్వారా నీటి సరఫరా ఇస్తుమని అన్నారు. ఇంటి నల్లాలు ఏమైనా దెబ్బతింటే మరమ్మత్తు లు చేస్తున్నామని వివరించారు. ఇంటి నల్లా సౌకర్యం లేనివారికి ఫైరింజన్ ద్వారా వాటర్ ఫేజర్ తో బురదను తొలగిస్తున్నామని పెర్కొన్నారు. దెబ్బతిన్న ఇళ్లు, రోడ్లు, ప్రాంతాలను పరిశీలించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో మందులను తనీఖి చేశారు. వరద ముంపు సహాయక తాత్కాలిక వసతిగృహణాలను కలెక్షన్ సందర్శించారు. పునరావాస కేంద్రంలో ఉన్నవారికి నాణ్యమైన బోజనం, త్రాగునీరు, ఉదయం అల్పాహరం, టీ అందించాలని అధికారులకు సూచించారు. వరద భాదితులు అపదలో ఉన్నారు వారికి మంచి సౌకర్యాలు కల్పించాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాలో గడిచిన కాలంలో ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున వరదలు ఎప్పుడూ రాలేదన్నారు. ప్రజలకు అండగా ఉంటూ అధికారులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి జరిగిన నష్టంపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. బొక్కలగడ్డలో వరద బాధితులకు కలెక్టర్ బియ్యం, నిత్యావసర సరుకులు, పాల ప్యాకెట్ లను పంపిణీ చేశారు.

## పశువుల కాపరులను రక్షించడానికి

# రెస్క్యూ టీం రెడీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ రూరల్/ అక్షరం న్యూస్ :** దంతలబోరు గ్రామం వద్ద కిన్నెరసాని, ముర్రేడు వాగు మధ్య వరద వల్ల పశువుల కాపరులు చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హుటా హుటిన దంతలబోరు గ్రామాన్ని చేరుకొని కిన్నెరసాని వరదలో చిక్కుకున్న వారికి అందుతున్న సహాయక చర్యలను పరిశీలించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం రెస్క్యూ టీమ్ పనులు మొదలుపెట్టగా, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తో కలసి ఎన్ డి ఆర్ ఎఫ్, ఇతర సిబ్బందితో అక్కడ ఉన్నటువంటి పరిస్థితిని ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పశువుల కాపరులందర్నీ సురక్షితంగా బయటికి తీసుకురాటానికి అన్ని ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని, ఇప్పటివరకు ఆరుగురు ఒడ్డుకి చేర్చడం జరిగిందని ఎంఎల్ఏ కూనంనేని తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు ఇంటర్ కీలకం





**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** గిరిజన సంక్షేమ గురుకులం ఆధ్వర్యంలో నడపబడుతున్న స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ లో ఏకాగ్రతతో చదివి సాధించి ఐఐటి నీట్ లో సీట్లు సంపాదించాలని ఐటీడీఏ, భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం రాత్రి రఘునాథపల్లిలోని స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ కళాశాలను పీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల తరగతి గదులు, డార్మెటరీ, పరిసరాలు, డైనింగ్ హాల్ ను పరిశీలించిన అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై కళాశాలలో అందుతున్న వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫ్యాకల్టీలు విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల బోధన తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో సీనియర్ ఫ్యాకల్టీలు లేనందున గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులు సరిగా అర్థం కావడం లేదని అలాగే మెనూ ప్రకారం సరియైన భోజనం అందడం లేదని విద్యార్థుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. తప్పనిసరిగా సీనియర్ ఫ్యాకల్టీలను నియమించాలని, మెనూ ప్రకారం భోజనము సమయానుకూలంగా అందించాలని, సీజనల్ ప్రకారం దొరికే పండ్లు ఫలాలు తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపాల్ కు ఆదేశించారు. విద్యార్థులు ఎవరూ బయటికి వెళ్లకుండా చూడవలసిన బాధ్యత ప్రిన్సిపాల్ పై ఉందని, వరదలు ఎక్కువ శాతం వస్తున్నందున పిల్లలు ఎవరు వాగులు, కెనాల్ వైపు వెళ్ళకుండా చూడాలని, తప్పనిసరిగా విద్యార్థులకు రాత్రిపూట స్టడీ అవర్స్ ఏర్పాటుచేసి ప్రత్యేకించి సీనియర్ ఫ్యాకల్టీని అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న గురుకుల కళాశాల, స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ కళాశాలలపై ఆర్ సి ఓ ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులు బాగా చదివేల ఫ్యాకల్టీలకు సూచనలు, సలహాలు ఇచ్చి తప్పనిసరిగా జేఈఈ, ఐఐటి, నీట్ లలో మంచి ర్యాంకులు సాధించి వేరే స్టేట్లో ఉన్న కళాశాలలో సీట్లు సంపాదించేలా కృషి చేయాలని గురుకులం ఆర్సిఓ నాగార్జునరావు కు సూచించారు. సీనియర్ ఫ్యాకల్టీలను త్వరలో నియమిస్తామని విద్యార్థులకు తెలుపుతూ గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీతో పాటు ఇంగ్లీష్ సబ్జెక్టుపై కూడా ప్రత్యేక దృష్టి సారించి ఫ్యాకల్టీలు అందిస్తున్న సలహాలు, సూచనలు విద్యార్థులు అర్థం చేసుకొని మంచిర్యాంకులు సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి, సింగరేణి కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, ఏవో కృష్ణ మరియు ఫ్యాకల్టీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన తండ్రి, కూతుర్లకు రూ. ఐదు లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా

- కుటుంబ సభ్యులకు చెక్ అందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..
- చెక్‌తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు..





**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 4**

**(అక్షరంన్యూస్) కారేపల్లి :**

భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి బుధవారం అందజేశారు. కారేపల్లి మండలం గంగారాం తండా కు చెందిన మోతీలాల్, ఆయన కుమార్తె అశ్విని వరదల్లో కారుతో సహా కొట్టుకుపోయి మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక వ్యక్తికి ఐదు లక్షల రూపాయల చొప్పున రు. 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎక్స్ గ్రేషియా తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, పత్రాన్ని అందజేశారు. అశ్విని మరణంతో దేశం, ప్రపంచం ఒక యువ శాస్త్రవేత్తను కోల్పోయిందని మంత్రి అన్నారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మోతీలాల్, అశ్విని చిత్రపటాలకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అధికారులు తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడులు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/**

**( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 4:**

పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది, పేకాట వ్యవహారాన్ని కొందరు వ్యక్తులు టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తుంది. వారి సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న కొందరిని అదుపులోకి తీసుకోని పంచనామా నిర్వహించి పోలీస్ స్టేషన్ అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం.

# భారతీయ స్టేట్ బ్యాంక్ ఖమ్మం రీజియన్ నల్గొండ ఏఓ ఆధ్వర్యంలో వరద బాధితులకు బట్టలు దుప్పట్లు పంపిణీ




**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 4 ( అక్షరంన్యూస్):**

భారతీయ స్టేట్ బ్యాంక్ ఖమ్మం రీజియన్ నల్గొండ ఏఓ ఆధ్వర్యంలో కలెక్ట్ చేసిన బట్టలు, వరద ల వల్ల ఇబ్బందులు పడుతున్న పునరావాస కేంద్ర లో ఉన్న కుటుంబలకు గాను న్యూ అండ్ unused బట్టలు, దూపట్లు మరియూ వివిధ రకాల బట్టల ను 2 ఆటో ట్రాక్కు లను పీడీ డిఆర్ డిఏ సన్నాసియ్య వారి సిబ్బంది కి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బిఐ రీజినల్ మేనేజర్ జి. లింగస్వామి, ఎస్ బిఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ షైక్ ఇబ్రహీం, ఎఫ్ ఐ మేనేజర్ ఆర్ .శివ కుమార్, ఆఫీసర్స్ రావింద్ర, గోపి , ఎస్ బిఐ బ్యాంక్ అధికారులు, ఎంప్లాయిస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# మా సేవలను గుర్తించి ఉద్యోగాలు కొనసాగించండి..

- **గురుకుల అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ)**
- **గురుకుల జోనల్ సమన్వయ అధికారి స్వరూపరాణి కి వినతి..**
- **10 సంవత్సరాలుగా సెలవులు లేకుండా తక్కువ వేతనంతో ఎక్కువ పనిచేస్తున్నాము**



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** గత 10 సంవత్సరాలుగా అన్ని అర్హతలు ఉండి ఎటువంటి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపరేషన్ చేసుకోవడానికి అవకాశం లేకుండా, తక్కువ వేతనానికి సెలవులు లేకుండా ఎక్కువ సమయం కేటాయించి, కరోనా లాంటి భయంకర సమయంలో కూడా గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేశామని మా సేవలను గుర్తించి అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ)గా మా ఉద్యోగాలు కొనసాగించాలని గురుకుల జోనల్ సమన్వయ అధికారి స్వరూపరాణి ని కలసి బుధవారం అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) వినతిపత్రం అందజేశారు. అందుకు జెడ్సీవో స్వరూపరాణి సానుకూలంగా స్పందించి గురుకుల సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లి తన వంతుగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) మాట్లాడుతూ...

గురుకుల విద్యాసంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించాలని గురుకుల కార్యదర్శి ఒక్కరోజులో తీసుకున్న నిర్ణయం అయోమయానికి గురిచేసిందని, ఎటువంటి లోపాలు లేకుండా తక్కువ వేతనానికి గురుకులాల్లో పనిచేస్తున్నామని, సమాచారం ఇవ్వకుండా ఒక్కరోజులో అన్యాయంగా మమ్మలను తొలగించి మా కుటుంబాలను రోడ్డును పడేయడం న్యాయం కాదన్నారు. తక్షణమే మమ్ములను ఉద్యోగాల్లోకి తీసుకొని మాకు న్యాయం చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అందరిని క్రోడీకరించి, పోరాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగాలు సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దార మమత, సుజాత, లత, కొరకొప్పుల సునీత, వీర నాగమణి, సుశీల, దుర్గ, సరస్వతి, శిరీష, మందుల రమాదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# గడిచిన వంద ఏళ్లల్లో ఇవే భారీ వరదలు..











**- వేలాది కుటుంబాలు వీటివల్ల నిరాశ్రుయులయ్యారు..**
**- ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటాం..**
**- కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**- బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ...**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్): కూసుమంచి :** గడిచిన వంద యేళ్ళల్లో రాష్ట్రంలో ప్రస్తుతం కురిసిన వర్షాలకే భారీ వరదలు వచ్చాయని, వీటి ద్వారా వేలాది కుటుంబాలు నిరాశ్రులయ్యాయని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండలం తుమ్మల తాండ, పాలేరు, నాను తాండ, నర్సింహులగూడెం గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి నష్టాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలను మంత్రి ఓదార్చారు. దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను పరిశీలించారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, అధికారులను చర్యలకై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణాలోని పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయన్నారు. వాగులు, వంకలు పొర్లి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, వేలాదిమంది కట్టుబట్టలతో మిగిలారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. సుమారు 5438 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా ఉందని, రూ. 2 వేల కోట్ల తక్షణ సహాయం అందించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని మంత్రి అన్నారు. తడిసిన ధాన్యం కనీస మద్దతు ధరకు కొంటామని, తడిసిన బియ్యం తీసుకొని సన్న బియ్యం ఇస్తామని ఆయన తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి జరిగిన నష్టంపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. పంట నష్టంపై క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పరిహారం అందుతుందని, కష్ట కాలంలో ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. నర్సింహులగూడెంలో బాధితులకు మంత్రి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ

# అకాల వర్షానికి పది ఎకరాలు పత్తి పంటకు తీవ్ర నష్టం..







**- ఆదుకోవాలని కౌలు రైతు ప్రభుత్వానికి మొర..**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** అకాల వర్షానికి పది ఎకరాల పత్తి తీవ్రంగా దెబ్బతిని నష్టపోయిన సంఘటన తల్లాడ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని గాంధీనగర్ తండాకు చెందిన రాజా 10 ఎకరాలను కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశాడు. ఈ నేపథ్యంలో పత్తి సాగు ఏపుగా పెరిగి మంచి పూత, పిందె దశలో ఉంది. ఈ నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి పత్తిలో పిందె, కాయ మొత్తం రాలిపోయింది. అంతేకాకుండా పత్తి చేను నిండా నీరు నిలవడంతో దిక్కుతోచని స్థితిలో కౌలు రైతు ఉన్నాడు. 10 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తే పంట చేతికొచ్చే దశలో అకాల వర్షానికి నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటివరకు ఈ పంటకు లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టానని వెల్లడించారు. ప్రభుత్వం స్పందించి తనకు పంట నష్టపరిహారం అందే విధంగా చూడాలని వేడుకుంటున్నారు. అదేవిధంగా తల్లాడ మండలంలో పలు గ్రామాల్లో పత్తి, వరి సాగుచేసిన రైతులు అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయారు. వ్యవసాయ అధికారులు సర్వే చేసి పంట నష్ట అంచనా వేసి రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా కౌలుకు తీసుకొని చాలామంది రైతులు నష్టపోతున్నారని, తక్షణమే వారి కుటుంబాలను ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.